60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్ • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 40
6-10-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

# స్పీకర్ - సుప్రీంకోర్టుల వివాదంతో ఎన్టీఆర్ నలిగిపోతున్నాడు!



ఇప్పటికే పలురకాల సమస్యలతో తల బొప్పికట్టిపోయివున్న ముఖ్యమంత్రి ఎన్ టి రామారావుకు - స్పీకర్, సుప్రీంకోర్టుల మధ్య ఏర్పడిన వివాదం పులిమీద పుట్రి లాగా పరిణమించింది. శాసనసభలో చొరబడి వచ్చిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు స్పీకర్ వెంటనే జైలు శిక్ష విధిస్తే, సుప్రీంకోర్టు ఆ చర్యను స్టే చేసింది. దీన్ని శాసనసభ వ్యవస్థలో న్యాయవ్యవస్థ జోక్యంగా భావించిన స్పీకర్ శ్రీ నారాయణరావు తిరిగి ఆ కార్యకర్తలను అరెస్ట్ చేయించి, రెండురోజులపాటు జైలులో వుంచి విడుదల చేయించారు. అయితే ఈ వివాదం ఇంతటితో పరిష్కారం కాలేదు. సుప్రీంకోర్టు తిరిగి కేసును చేపట్టి, నోటీసులు జారీచేసింది. కోర్టు ధిక్కార నేరారోపణపై విచారణ ప్రారంభించింది.

స్పీకర్ మాత్రం సుప్రీంకోర్టు నోటీసులను ఖాతరు చేయవలసిన అవసరం లేదనే పట్టుదలతో వ్యవహరిస్తున్నారు అవసరమైతే శాసనసభను సమావేశపరచి, చర్చ జరపాలని వాదిస్తున్నారు. ఎన్ టి ఆర్ కు ఈ సమస్య మ్రింగుడు పడటంలేదు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ను సుప్రీం కోర్టుకు పంపి, సమాధానం చెప్పాలని ఆయన భావన. ఆయన భయం ఆయనది. గుజరాత్ రాష్ట్రం నడియాద్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ అరెస్ట్ వివాదంలో సుప్రీంకోర్టు తీసుకున్న సత్వర కఠిన వైఖరి ఆయనను కలవరపరుస్తున్నది.

## మా రాజకీయ పరిశీలకుడు

న్యాయవ్యవస్థ ప్రతిపత్తికి భంగంకల్గే పరిస్థితిలో, సుప్రీంకోర్టు ఎంతగా దాన్ని నిరోధిస్తుందో, ఈ సంఘటన నిరూపించింది. ఎన్ టి ఆర్ పై ప్రొ॥ [illegible] సత్యనారాయణ పెట్టిన అవినీతి ఆరోపణల కేసు, ఆ తర్వాత వచ్చిన విశ్వామిత్ర కేసు సుప్రీంకోర్టు పరిశీలనలో వున్నాయి. ఈ సమయంలో సుప్రీం కోర్టుతో వివాదం పెట్టుకునేందుకు ఎన్ టి ఆర్ సిద్ధంగా లేదు. అయితే స్పీకర్ మాత్రం ఇందుకు అంగీకరించటంలేదు. న్యాయవ్యవస్థ ప్రతిపత్తివలె శాసనసభల స్వయం ప్రతిపత్తికూడా ప్రజాస్వామ్య మనుగడకు ప్రాణాధారమని ఆయన వాదన. ఈ విషయంలో రాజీపడే ప్రశ్నే లేదని నారాయణరావుగారు అంటున్నారు. వీరిద్దరిమధ్య ఎన్ టి ఆర్ నలిగిపోతున్నారు పాపం.

నారాయణరావుగారికి ముఖ్యమంత్రికి మధ్య రాజకీయంగాకూడా సత్సంబంధాలు ఉన్నట్లులేదు. తెలుగునాడు నాయకులు నలుగురూ ఎన్. టి. ఆర్. పై తిరుగుబాటు ప్రకటించినప్పుడు నారాయణరావు వారిని వెన్నుతట్టి ప్రోత్సహించారన్న వదంతివుంది ముందుగా తిరుగుబాటుకు రంగం సిద్ధంచేసి, పాతికమంది ఎమ్మెల్యేలను కూడగట్టి ఎన్ టి ఆర్ ప్రభుత్వ పతనం ఖాయమని పత్రికలవారితోకూడా చెప్పారాయన. ఆ తర్వాత ఏందుకో

-కొరవ 7వ పేజీలో

దిగ్విజయంగా నాలుగు సంవత్సరాలు నిండి ఐదవ సంవత్సరంలో అడుగిడుతున్న
శుభసందర్భంలో మా పురోభివృద్ధికి కారకులైన- మీ ఆదరాభిమానాలకు,
సహాయ సహకారాలకు, సలహాలకు కృతజ్ఞతలు తెలుపుతూ-

విజయదశమికి మా శుభాకాంక్షలు



మద్రాసులో మీ ఇంటి భోజనాన్ని మరిపించే ఆంధ్ర శాకాహార భోజనానికి, మరీమరీ నెల్లూరువారి
పసందైన వంటకాలకు అచిరకాలంలోనే తనదైన ప్రత్యేకతను సంతరించుకున్న

నిర్మల వెజిటేరియన్ హోటల్

174, గోవిందప్పనాయకన్ స్ట్రీట్ - మద్రాసు-600 001

అభినందనలు: పోలంరెడ్డి రఘునాధ రెడ్డి, కోడూరు మధుసూదనరెడ్డి

స్థాపితం : 1957 ఫోను : 3270

# నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్

ఈ విజయదశమికి మా ఖాతాదారులకు, డెపాజిటర్లకు

## మా హృదయపూర్వక శుభాకాంక్షలు

అడ్రసు మార్పు గమనించండి.

ఈరోజునుంచి మా కార్యాలయము సువిశాలమైన

## *16/1147 గాంధీనగర్, నెల్లూరు-524 001*

నకు మార్చబడినది. ఇకనుండి వ్యాపార లావాదేవీలు

ఇచ్చటే జరుపబడును. గమనించ ప్రార్థన.

మా ఖాతాదారులు, డెపాజిటర్లు, శ్రేయోభిలాషులు ఇకముందుకూడా

మీ ఆదరాభిమానాలను, ఆశీర్వాదములను అందించవలసిందిగా

ప్రార్థిస్తున్నాము.

భవదీయుడు

జె. వి. రెడ్డి,

మేనేజింగ్ పార్ట్నర్